# 224

"గురి యొద్దకే పరుగెత్తుచున్నాను" ఫిలిప్పీ 3:14

పల్లవి: ఈ లోక యాత్రలో నే సాగుచుండ (2)
ఒకసారి నవ్వు ఒకసారి యేడ్పు (2)
అయినను క్రీస్తేసు నాతోడ నుండు (2)

1. జీవిత యాత్ర యెంతో కఠినము (2)
ఘోరాంధకార తుఫానులున్నవి (2)
అభ్యంతరములు యెన్నెన్నో వుండు (2)
కాయువారెవరు రక్షించేదెవరు (2) ॥ఈలోక॥

2. హృదయము శుద్ధిపరచుకొన్నాను
నా చేతులెంతో పరిశుద్ధపరచ
అనుకొనని రీతి అపవాది వచ్చి
నా జీవితమును నిరాశపరచె ॥ఈలోక॥

3. నీవే ఆశ్రయం క్రీస్తేసు ప్రభువా
అనుదినము నన్ను ఆదరించెదవు
నీతో ఉన్నాను విడువలేదనెడు
నీ ప్రేమ మధుర స్వరము విన్నాను॥ఈలోక॥

4. ఈ అనుభవముతో నేనడచుకొందు
ప్రియయేసు వైపు నేను చూచుచు
గతమునంత నేను మరచిపోయెదను
కన్నీరు తుడుచు నా ప్రియ ప్రభువు॥ఈలోక॥

5. తోడైయుండెదవు అంతము వరకు
నీవు విడువవు అందరు విడిచినను
నూతన బలమును నా కొసగెదవు
నే స్థిరముగ నుండ నీ కోరిక యిదియే॥ఈలోక॥